నేటి నుంచి అయ్యప్పస్వామి బ్రహ్మోత్సవాలు

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 6 : పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఈనెల 7 నుంచి 13 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు అయ్యప్ప స్వామి భక్త సమాజం ఉత్సవ కమిటీ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 7న మహా గణపతి హోమం, స్వర్ణ ధ్వజస్తంభ ధ్వజారోహణం, 12న మహిళా భక్తులచే స్వామివారికి లక్షపుష్పార్చన, 18 మెట్ల మహాపడిపూజ, మహాన్నదాన ప్రసాద కార్యక్రమం, 13న కేరళ తాంత్రికులచే 108 కలశములతో విశేష పూజలు, స్వామికి అభిషేకం, ఊరేగింపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులందరూ పాల్గొనాలని కోరారు.

జిల్లాస్థాయి చెస్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

వలిగొండ, డిసెంబర్ 6 : 67వ స్కూల్ గేమ్స్ నిర్వహణలో భాగంగా మండల కేంద్రంలోని వేంకటేశ్వర జడ్పీహెచ్‌ఎస్ అవరణలో బుధవారం అండర్-14, 17 మండల స్థాయి చెస్ పోటీలను నిర్వహించారు. అండర్ -17 బాలుర విభాగంలో సుక్క అర్జున్, ఎం.భాస్కర్, బాలికల విభాగంలో బి.దివ్య, బి. నందిని, అండర్ -14 విభాగంలో బాలురు ఆర్. శివసాయి, పి.మనోజ్, బాలికల విభాగంలో ఎన్.చైతన్య, కే.మిలిందా ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. ఈనెల 8న భువనగిరిలోని ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

పరమశివుడి దశావతారాలే దశ మహాభైరవులు

సిద్ధగురు రమణానందమహర్షి

దశ మహాభైరవుల విగ్రహ ప్రతిష్ఠ చేస్తున్న సిద్ధగురు రమణానందమహర్షి

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 6 : పరమశివుడి దశావతారాలే దశ మహాభైరవులని సిద్ధగురు రమణానందమహర్షి భక్తులకు తెలియజేశారు. మండలంలోని నాగిరెడ్డిపల్లిలో గల శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో బుధవారం దశ మహాభైరవుల లింగప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకాలన్నింటికి సాక్షిభూతమైన వాటిని సంరక్షించి జగత్తును నిత్యం కాపాడే దేవదేవుడు పరమశివుడని వివరించారు. దశ మహాభైరవుల్లో మహాకాళ భైరవ, అక్ష్యోభ్యభైరవ, కబంధభైరవ, ధూమవంతభైరవ, ఏకవక్తభైరవ, మతంగభైరవ, పంచవక్తభైరవ, కాలభైరవ, కామేశ్వరభైరవ, లక్ష్మీకుబేరసహితశ్రీస్వర్ణాకర్షకభైరవులుగా ఉన్నారని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

శివకేశవ పీఠాధీశ్వర శ్రీమాతా శివానంద

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 6 : ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని గుంటూరు జిల్లా తాడేపల్లిలోని శివకేశవ పీఠాధీశ్వర శ్రీమాతా శివానంద అన్నారు. బుధవారం భూదాన్‌పోచంపల్లిలో ఆధ్యాత్మిక భక్త సమాజం చతుర్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మార్కండేశ్వర ఆలయ ఆవరణలో ఆత్మజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె భక్తులకు ప్రవచనాలు వివరించారు. కార్యక్రమంలో భారత పురుషోత్తం, బడుగు చండీకేశ్వర్, కటకం తుకారం, చక్రాల నర్సింహ, నోముల అశోక్, పుప్పాల నాగేశ్వర్, సుంకి వెంకటేశం, సీత సత్యనారాయణ, గంజి బాలయ్య, చిట్టిపోలు గోవర్ధన్, రుద్ర వెంకటయ్య, రవీందర్, భువనగిరి యాదగిరి, బొమ్మ పాండు, కొంక వీరేశం, కడవేరు ఎల్లప్ప, సురపల్లి వీరేశం, భోగ నరసింహ, బొమ్మ పాండు, సిరిమల్లె వెంకటేశం, ఆడెపు భావనరుషి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీమాతా శివానంద

రాష్ట్ర స్థాయి పోటీలకు పాటిమట్ల విద్యార్థిని

జటంగి శ్రావణి

మోత్కూరు, డిసెంబర్ 6 : మండలంలోని పాటిమట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని జటంగి శ్రావణి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైంది. ప్రభుత్వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా జోనల్ స్థాయిలో ఇటీవల నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో శ్రావణి పాల్గొని ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల హెచ్ఎం ఎం.అగ్గిరాములు, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఏ.రామంజని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని జేఎన్ ఎస్‌లో త్వరలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో శ్రావణి పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు శ్రావణి ఎంపిక కావడంపై ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందించారు.

పిల్లల బరువును పోషణ్ ట్రాక్‌లో నమోదు చేయాలి

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత

నూతనకల్, డిసెంబర్ 6 : పిల్లల బరువును తూకం, ఎత్తు, కొలతలు పోషణ్ ట్రాక్‌లో నమోదు చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత సూచించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

నూతనకల్, డిసెంబర్ 6 : ప్రజలు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఎంపీడీఓ ఇందిర సూచించారు. మండలంలోని మాచనపల్లి, లింగంపల్లి గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇంకుడు గుంతలను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకుడు గుంతల వల్ల భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. భవిష్యత్ తరాల కోసం నీటిని ఆదా చేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై అందరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, ఉమేశ్ పాల్గొన్నారు.

బొమ్మకల్‌లోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

మాడ్గులపల్లి, డిసెంబర్ 6: ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కాంటా వేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల వర్షాలు కురుస్తున్నాయని, ఎప్పటికప్పుడు కాంటాలు వేయాలని సూచించారు. రైతులకు వెంటనే బిల్లులు అందేలా చూడాలని ఆదేశించారు. ఇప్పటివరకు కాంటా ప్రక్రియ ఎంత వేశారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లారీల సమస్య ఉంటే అధికారులకు సమాచారం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ జమీరుద్దీన్, డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు, డీఎంసీఎస్ నాగేశ్వర్‌రావు, డీటీసీఎస్ జావీద్, సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి, ఏఈవో లావణ్య తదితరులు ఉన్నారు.

ఘనంగా గాయిత్రి మహా యజ్ఞం

దేవరకొండరూరల్, డిసెంబర్ 6: మండలంలోని తాటికోల్ గ్రామంలో బుధవారం ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో గాయిత్రి మహాయజ్ఞాన్ని గురుస్వామి ఎరుకల వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. తెల్లవారుజామున ఆంజనేయస్వామి కి అభిషేకాలతో పూజలు ప్రారంభించి అర్చకులు వేద మంత్రాలతో యజ్ఞాన్ని పూర్తి చేశారు. గ్రామం సుభిక్షంగా పాడిపంటలతో, సుఖశాంతులతో ఉండాలనే ఉద్దేశ్యంతో యజ్ఞం నిర్వహించినట్లు వెంకటయ్య తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నుంచి వచ్చిన సాధువులు గురుస్వాములు పొలగోని సైదులు, బాలస్వామి, రాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హైవేపై అవస్థలు

- **నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారిపై సర్వీస్ రోడ్లు లేక ప్రజల పాట్లు**
- **రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురుగునీరు**

దామరచర్ల, డిసెంబర్ 6: మండల కేంద్రంలో నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారి ఏర్పాటు చేసి ఏండ్లు గడుస్తున్నా ట్రాఫిక్ సమస్య తీరలేదు. ఇంతవరకు రోడ్డుకిరువైపుల సర్వీసు రోడ్లు, బస్‌షెల్టర్లు ఏర్పాటు చేయలేదు. నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోని వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి పవర్‌ప్లాంటుకు నిత్యం వాహనాలు ఈకూడలి నుంచే ప్రయాణిస్తున్నాయి. దీంతో పాటుగా మండల కేంద్రం నుంచి 10 గ్రామాలకు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతుంది. సర్వీసు రోడ్లు లేకపోవడంతో వాహనాలు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా వెళ్తున్నాయి. ఇక బస్సుల కోసం వేచి ఉండాల్సిన ప్రయాణికులకు సరైన షెల్టర్ లేదు. ఎండనక.. వానక బస్సులకోసం రోడ్లపైనే గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి. డ్రైనేజీలు లేకపోవడంతో మురుగు నీరు రోడ్డుపైనే ప్రవహిస్తుంది. కిలోమీటరు పరిధిలో ఇదే పరిస్థితి. అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

దామరచర్లలో ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీరు

దామరచర్లలో ఇష్టారాజ్యంగా వస్తున్న వాహనదారులు

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మోత్కూరు, డిసెంబర్ 6 : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజన్నగూడేనికి చెందిన చల్ల ప్రవీణ్(16) మృతి చెందాడు. మంచినీరు తెచ్చేందుకు మోత్కూరుకు వస్తుండగా పట్టణంలోని సెక్రేడ్ హార్ట్ హైస్కూల్ సమీపంలో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని బైక్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని 108 వాహనంలో భువనగిరికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. హైదరాబాద్‌లో ఇంటర్మీడియట్ చదువుతున్న ప్రవీణ్ ఇటీవలే స్వగ్రామం వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

రామగిరి, డిసెంబర్ 6 : నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల(ఎన్‌జీ)లో ఖాళీగా ఉన్న సబ్జెక్టుల్లో అతిథి అధ్యాపకులను భర్తీ చేయనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులు ఈ నెల 11లోగా అన్ని సర్టిఫికెట్స్ జతచేసి దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలని సూచించారు. దరఖాస్తుదారులకు ఈ నెల 11న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాణిజ్య శాస్త్రం-1, బీబీఏ(ఈ కామర్స్)-1 ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు.

బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

మిర్యాలగూడ, డిసెంబర్ 6: కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మంత్రి వర్గంలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగయ్యగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మిర్యాలగూడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు గుర్తిం చాలని కోరారు. బీసీ డిక్లరేషన్ అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తానన్న బీసీ కుల గణనను ప్రారంభించి బీసీల విశ్వాసాన్ని పొందాలని అన్నారు. బీసీల ఆం కాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేయాలని సూచించారు. బంటు వెంకటేశ్వర్లు, అంజియాదవ్, రాంబాబు యా దవ్, వంశీ, వెంకటేశ్, రమేశ్ తదిత రులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

కొండమల్లేపల్లి, డిసెంబర్ 6 దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీతారామ చంద్రమౌ ళీశ్వర ఆలయంలోని రమావత్ దస్రూనాయక్-జ్యోతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దస్రూనాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు.